మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 29.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+6/4 Pages: 12+6/4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 265 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# కరీంనగర్లో పోలీస్ రాజ్యం

## ఒకేరోజు ముగ్గురు బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

- అరెస్టులపై పోలీసుల అత్యుత్సాహం
- కార్పొరేటర్ల భర్తలపై తప్పుడు ఫిర్యాదులు
- లోతైన విచారణ చేయకుండానే కేసులు
- కోర్టు కేసు దాచి ఫిర్యాదు చేసిన వైనం
- వాస్తవాలు తెలుసుకోకుండానే అరెస్టులు
- న్యాయస్థానంలో పోలీసులకు ఎదురుదెబ్బ
- కోర్టు ఆదేశాలతో విడుదలైన నేతలు



*కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ నుంచి బయటికి వస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల అశోక్, కాశెట్టి శ్రీనివాస్ తదితరులు*

*కరీంనగర్ సీపీ కార్యాలయం పరిధిలో బీఆర్ఎస్ నేతలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారు. ముందు వెనుకా చూడకుండా కేసులు నమోదు చేస్తున్నారు. భూవివాదాల ఫిర్యాదులపై కనీసం విచారించకుండానే బీఆర్ఎస్ నేతలే టార్గెట్‌గా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. పోలీసుల కక్షపూరిత వైఖరిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మరో ముగ్గురు బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన ఘటనలో పోలీసుల అత్యుత్సాహం బట్టబయలైంది. కోర్టులో పోలీసులకు ఎదురుదెబ్బ తగలడంతో వారి వైఖరిపై అనుమానాలు కలుగుతున్నాయి.*

కరీంనగర్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): గత కొద్దిరోజులుగా కరీంనగర్ సీపీ కార్యాలయం పరిధిలో బీఆర్ఎస్ నేతలే టార్గెట్‌గా కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే పలువురు కార్పొరేటర్లపై పోలీసులు వివిధ కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. బుధవారం మరో ముగ్గురు బీఆర్ఎస్ నేతలైన (బీఆర్ఎస్ కార్పొరేటర్ల భర్తలు) ఎడ్ల అశోక్, కాశెట్టి శ్రీనివాస్, తుల బాలయ్యను అరెస్ట్ చేశారు. ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపినట్టుగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ కేసు విషయంలో కోర్టులో పోలీసులకు ఇదేరోజు ఎదురుదెబ్బ తగిలింది. నిందితులపై పోలీసులు పెట్టిన సెక్షన్లు సమంజసంగా లేవని, 41 సెక్షన్ కింద నోటీస్ ఇచ్చి విడుదల చేయాలని ఆదేశించింది. దాంతో కంగుతిన్న పోలీసులు కోర్టు ఆదేశాల మేరకు వారిని విడుదల చేశారు. భూవివాదాలు, ఆక్రమణలు, బెదిరింపులు తదితర ఫిర్యాదులకు సంబంధించి పరిశీలించడానికి కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి కమిషనరేట్ పరిధిలో ఎకనామిక్ అఫెన్స్ వింగ్ (ఈవోడబ్ల్యూ)ను ఏర్పాటుచేశారు. ఫిర్యాదులు తీసుకోవడం, వాటిని పరిశీలించి చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయడం వంటివి స్వాగతించదగినదే. కానీ కొద్దిరోజులుగా కరీంనగర్‌లో నమోదవుతున్న కేసులన్నీ.. బీఆర్ఎస్ నేతలే టార్గెట్‌గా జరుగుతున్న తీరుపై విమర్శలు వస్తున్నాయి.

### ఏది నిజం? ఏది అబద్ధం?

కరీంనగర్‌కు చెందిన మామిడి రవీందర్‌రెడ్డి పేరిట ఇచ్చిన తాజా ఫిర్యాదుపై ఆ ముగ్గురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. తన సతీమణి మామిడి పుష్పలత పేరుపై తీగలగుట్టపల్లి › 2వ పేజీలో



# హిమాచల్‌లో హైడ్రామా

## పతనం అంచున కాంగ్రెస్ ప్రభుత్వం

- మంత్రి విక్రమాదిత్యసింగ్ రాజీనామా.. ఆ వెంటనే వెనక్కి
- కాంగ్రెస్ మెజార్టీ నిరూపించుకోవాలి: ప్రతిపక్షాల డిమాండ్
- అధిష్ఠానం నుంచి సిమ్లాకు ముగ్గురు పరిశీలకులు › 8
- విపక్ష ఎమ్మెల్యేలను బయటకు పంపి.. బడ్జెట్‌కు ఆమోదం

# రాష్ట్ర ప్రభుత్వంలో త్వరలో తిరుగుబాటు

- లోక్‌సభ ఎన్నికల తరువాత మీరే చూస్తారు
- హిమాచల్ అవుతుందో.. కర్ణాటక అవుతుందో చూద్దాం
- రాష్ట్రంలో కాంగ్రెస్ బలం 64 మంది ఎమ్మెల్యేలే
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో తిరుగుబాటు జరిగే అవకాశం ఉన్నదని బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఏమి జరుగుతుందో మీరే చూడండి అంటూ › 5వ పేజీలో



మీడియాతో మాట్లాడుతున్న కడియం శ్రీహరి, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్

# రేవంత్.. అది నోరేనా!

## సీఎంగా ఉండి.. ఇదేం జుగుప్సాకర భాష?

- హామీలు అమలు చేసే చేవ లేకనే బీఆర్ఎస్‌పై దాడి.. 13 హామీలు అమలు చేయాలి
- రాజకీయాలకు మగతనంతో ఏం సంబంధం?.. సోనియా, ప్రియాంక మహిళలే కదా!
- 17 లోక్‌సభ స్థానాలు గెలిచి రేవంత్ తన మగతనమేంటో నిరూపించుకోవాలి
- రాష్ట్రానికి సీఎం అనే సోయితో మాట్లాడాలి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- రేవంత్‌రెడ్డి భాష మార్చుకోవాలి.. ఆయనకు ముఖ్యమంత్రి అనే సోయి లేదు
- సీఎం సీటును టచ్ చేసే వాళ్లు ఆయన పక్కనే ఉన్నారు: సత్యవతి రాథోడ్
- సవాల్ విసిరే అర్హత ఆయనకు ఉందా?.. రాహుల్‌ని ప్రధానిగా ప్రకటించే దమ్ముందా?
- నమ్మిన ప్రజలకు శఠగోపం పెట్టారు: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

మీ అంతట మీరు కూలిపోతే మేము ఏమీ చేయలేం. రేవంత్ మాటలు తన కుర్చీని తాకొద్దని పక్కనున్న మంత్రులకు చెప్పినట్టుగా అనిపించింది. రేవంత్ సీఎం కుర్చీ ఇనాం కింద రాలేదు, వారసత్వంగా రాలేదు అంటున్నాడు. కచ్చితంగా సీఎం కుర్చీ నీకు ఇనాం కిందనే వచ్చింది. గాంధీ కుటుంబం రేవంత్‌రెడ్డికి సీఎం కుర్చీని ఇనాం కిందనే ఇచ్చినట్టు భావిస్తున్నం.
–కడియం శ్రీహరి

అధికారంలోకి వచ్చింది మొదలు తెలంగాణపై విషం కక్కుడు, ప్రగతిపై విషం చిమ్ముడు, మేడిగడ్డపై కుట్రలు తప్ప సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేసిండు. రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి అప్పగిస్తే కుక్కలు చింపిన విస్తరి చేసిండు. మగతనం అంటూ జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేస్తూ సీఎం పదవికి మచ్చ తెస్తుండు. హామీలు అమలు చేసే చేవ లేక బీఆర్ఎస్‌పై ఎదురు దాడి చేస్తుండు. రాజకీయాలతో రైతులను ఆగం చేయాలని చూస్తుండు. ఆరు గ్యారెంటీలపై 600 కొర్రీలు పెడుతుండు. రేవంత్ సీటును టచ్ చేసేవాళ్లు ఆయన పక్కనే కాపుకాసుకుని ఉన్నారు. › 3




